క్లుప్తంగా

చదువుతోనే బంగారు భవిష్యత్తు



నందినికి నగదు పురస్కారం అందిస్తున్న జెడ్పీటీసీ అనిల్ జాదవ్

నేరడిగొండ: చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఏలేటి లింగారెడ్డి స్మారకార్థం ఆయన కుమారులు రాజశేఖర్‌రెడ్డి, చందురెడ్డి ఆధ్వర్యంలో ‘పది’లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సోలంకి నందినికి పంద్రాగస్టు వేడుకల సందర్భంగా మంగళవారం నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ సమయంలో జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జగదీశ్వరి, ఎంపీవో శోభన, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా సర్వీస్ రోడ్లు



నేరడిగొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్లు ప్రమాదకరంగా మారాయి. రాకపోకలు సాగించే వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రోడ్లకు మరమ్మతు, వరద బాధితులను ఆదుకుంటామని గతనెల 28న కలెక్టర్ రాహుల్‌రాజ్ హామీ ఇచ్చారు. ఇప్పటివరకు పనులు ముందుకు సాగలేదు. దీంతో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



యువచైతన్య యూత్ కార్యవర్గ సభ్యులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో యువచైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని సాయికృష్ణ, ఉపాధ్యక్షుడిగా సూది మణికంఠ, ప్రధాన కార్యదర్శిగా పడిపెల్లి ధనుంజయ్, కోశాధికారిగా సంగు నరేందర్, గౌరవ అధ్యక్షుడిగా కొంగర్ల రాజేశ్వర్, సలహాదారుగా వొర్ని సంతోష్, చిల్కూరి సాయికృష్ణ, సూర్యవంశీ అశోక్, విజ్జు, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా పాశపు నరేశ్, గుర్రాల కార్తీక్, శ్రీమాన్, దినేష్, ప్రశీత్, ఉదయ్, లక్ష్మణ్, సంజయ్, శివ, సాయి, హరికృష్ణ, రాము ఎన్నికయ్యారు.

సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న సీఐ అశోక్

ఎదులాపురం: పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అగ్గిమల్ల దేవన్నకు అప్పగించారు. పంజాబ్‌చౌక్ ప్రాంతంలో ఫోన్ పోయిందని బాధితుడు మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ అశోక్ సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి ఫోన్ ట్రాక్ చేసి బాధితుడికి ఫోన్‌ను అప్పగించారు. కానిస్టేబుల్ నరేశ్, రమేశ్, సంజు పాల్గొన్నారు.

ఘనంగా రాంసింగ్ జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: బంజారాల మొట్టమొదటి పద్మశ్రీ అవార్డు గ్రహీత రాంసింగ్ భానావత్ జయంతిని మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జేపీ నాయక్, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో ఉన్న బంజారాలను ఏకం చేయడానికి ఆలిండియా బంజారా సేవా సంఘం స్థాపించిన వారిలో రాంసింగ్ ఒకరని పేర్కొన్నారు. బంజారాలకు చేసిన సేవలకుగాను ఆయన్ను 1992లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని తెలిపారు. నాయకులు విజయ్‌కుమార్, దేవావత్ ధరంసింగ్, రత్నావత్ సంజీవ్, దత్త, జైవంరావు, రోమిత్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు..

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

కైలాస్‌నగర్: 77వ స్వాతంత్య్ర వేడుకలను జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు జాతీయ పతకాలను ఎగురవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యోగులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.

- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
- జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి వీఆర్ఆర్.వరప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. జడ్జీలు, న్యాయవాదులు, ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. క్రీడాపోటీల్లో ప్రతిభచాటిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. జడ్జీలు శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శైలజతో కలిసి చైర్మన్ జోగు ప్రేమేందర్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు.



జాతీయ గీతాలాపన చేస్తున్న డీఎఫ్ఓ రాజశేఖర్, ఉద్యోగులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్



ఫిల్టర్‌బెడ్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న చైర్మన్

- ఫిల్టర్‌బెడ్‌లో జరిగిన వేడుకల్లో డీఈ తిరుపతి, చైర్మన్, కమిషనర్‌లతో కలిసి త్రివర్ణపతకాన్ని ఎగురవేశారు.
- అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్ఓ రాజశేఖర్, విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ప్రణీత, ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో ఆర్ఎం సోలమన్, డీఆర్‌డీఏ కార్యాలయంలో డీఆర్‌డీవో కిషన్, సంక్షేమశాఖల సముదాయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, బీసీ సంక్షేమాధికారి రాజలింగు, దళితాభివృద్ధిశాఖ అధికారి సునీతలతో కలిసి జాతీయ పతకాన్ని ఎగురవేశారు.
- జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో డీడబ్ల్యూవో మిల్కా, భూ గర్భజలవనరుల శాఖలో ఏడీ శ్రీవల్లి, పంచాయతీ కార్యాలయంలో డీపీవో శ్రీనివాస్, ఆర్అండ్‌బీ కార్యాలయంలో ఈఈ నర్సయ్య, యువజన సర్వీసుల శాఖలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, కార్మికశాఖ కార్యాలయంలో సహాయ కమిషనర్ శ్రావణి, రిమ్స్‌లో డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు.

అల్పాహారం అందజేత



విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న డీఎస్ఓ కిరణ్‌కుమార్

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన, వాటిని తిలకించేందుకు వచ్చిన పాఠశాలల విద్యార్థులకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. విద్యార్థులకు అరటిపండ్లు, సమోసాలు అందజేయడంతో పాటు వారికి తాగునీటి వసతి సైతం కల్పించారు. డీఎస్ఓ కిరణ్‌కుమార్ స్వయంగా వాటిని పంపిణీ చేశారు. నాయబ్ తహసీల్దార్లు రాథోడ్ బాబుసింగ్, ప్రేంనివాస్, ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార, వాణిజ్య, వర్తక సంఘం ఆధ్వర్యంలో

ఆదిలాబాద్ వ్యాపార, వాణిజ్య, వర్తక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని దేవిచంద్‌చౌక్‌లో ప్రధాన కార్యదర్శి గంద్రత్ సంతోష్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అల్పాహారం పంపిణీ చేశారు. ఉపాధ్యక్షుడు మటోలియా, కోశాధికారి నితీష్ మఖారియా, మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్, సంఘ ప్రతినిధులు రవి పహడియా, వెంకట్‌రెడ్డి, మనోజ్, దామోదర్, రవీందర్, నారాయణ తదతరులు పాల్గొన్నారు.

ఊరూరా జెండా పండుగ

మండలకేంద్రాలు, పల్లెల్లో జెండా పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, జీపీలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మహనీయుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



ఎదులాపురం: సీపీఐ కార్యాలయం వద్ద..



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



నార్నూర్‌లో..



ఆదిలాబాద్‌రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో



ఇచ్చోడ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



జైనథ్‌లో..



బజార్‌హత్నూర్‌లో ఎంపీపీ అజాదే జయశ్రీ



గుడిహత్నూర్‌లో..



సిరికొండలో..



నేరడిగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



తలమడుగు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మి



బేల: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



ఉట్నూర్‌లో జెండావిష్కరిస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు



ఇంద్రవెల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



ఇచ్చోడ: దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు



నేరడిగొండ ఎంపీపీ కార్యాలయం వద్ద..



సిరికొండ: రిమ్మ ఆశ్రమ పాఠశాలలో..



తాంసి తహసీల్దార్ కార్యాలయంలో..



భీంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో

పార్టీల కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు



జాతీయ పతకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. కైలాస్‌నగర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న త్రివర్ణపతకాన్ని ఎగురవేశారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుని కొనియాడారు. శాంతినగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ మువ్వన్నెల పతకాన్ని ఎగురవేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సీఆర్ఆర్ నివాసం వద్ద నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. పార్టీ సీనియర్ నాయకుడు వి.హనుమంత్‌రావు, గండ్రత్ సుజాత తదితరులు పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్‌చౌక్‌లో జిల్లా అధ్యక్షుడు అల్లూరి రాజారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

బోథ్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ జాతీయ జెండా ఎగురవేశారు. బీజెపి ఆధ్వర్యంలో సాకటి దశరథ్ జెండా ను ఆవిష్కరించారు. విద్యార్థులు గ్రామాల్లో నినాదాలు చేస్తూ దేశ భక్తిని చాటారు. గాంధీ, భరతమాత, సుభాష్ చంద్రబోస్ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్



జాతీయ గీతాలాపన చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, వీహెచ్ తదితరులు



త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న పాయల్ శంకర్

భరంపూర్ మండల ఏర్పాటుకు ఉద్యమం

తలమడుగు: భరంపూర్ మండల ఏర్పాటుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మండల సాధన సమితి నాయకులు బాబాన్న, కేదరేశ్వర్‌రెడ్డి, కిరణ్ కుమార్ తెలిపారు. భరంపూర్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, మంత్రి ఐకేరెడ్డిలు భరంపూర్ మండల ఏర్పాటుకు అనుకూలంగా ప్రభుత్వానికి లేఖలు పంపించారని తెలిపారు. ఈ విషయమై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి కమిటీని ఏర్పాటు చేశారు. బొల్లారపు బాబన్న, మొటట్టి కిరణ్, కేదారేశ్వర రెడ్డ, రాజేశ్వర్ సోమన్న, సి. రమేశ్‌రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

‘రాజకీయం చేయడం సరికాదు’

నేరడిగొండ: ఆదివాసీ తెగలను విడగొట్టే భాగమే తుడుందెబ్బ కమిటీ నాయకుల తీరు ఉందని లఖంపూర్ సర్‌మేడి ఆత్రం సోనేరావు, తుడుందెబ్బ మండల కమిటీ అధ్యక్షుడు జుగ్నక్ సాంబన్న అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీలు మాట్లాడారు. ఎంపీ సోయం బాపూరావ్ నాయకత్వంలో చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ప్రధానికి లిఖితపూర్వకంగా వినతి పత్రాలు అందించి న్యాయ శాఖను ఆశ్రయించిన విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. గోడం నగేశ్, భూర పోచయ్య, గోడం రేణుక, పుర్క బాపురావు, కుమ్రం జంగు లాంటి ఆదివాసీ నాయకులు ఆదివాసీ తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలిపారు. తుడుందెబ్బను అడ్డు పెట్టుకొని ఆదివాసీ సమాజాన్ని రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశంలో ఆత్రం లక్ష్మణ్, కోట్నాక్ కోటేశ్వర్, పెరుమండ్ల గంగాధర్, సిడం రాంపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బోథ్: పారిశుద్ధ్య కార్మికులకు రూ.5 లక్షల బీమా, అంత్యక్రియల కోసం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎంపీపీ శ్రీనివాస్ కార్మికులతో కలిసి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, పిప్పలదరి సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

రిటైర్డ్ సైనికులకు సన్మానం

బోథ్: మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో పంద్రాగస్టు వేడుకల సందర్భంగా మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ సైనికులు రాసం ప్రవీణ్ కుమార్, తడక పోశెట్టిలను ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు శ్రీకాంత్, కరస్పాండెంట్ రాజశేఖర్, సచిన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఇళ్ల స్థలాల పంపిణీపై ఫిర్యాదు

ఇచ్చోడ: మండలంలోని అడెగామ(కె) పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాల పంపిణీలో అవకతవకలు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. పక్క ఇళ్లు, వ్యవసాయ భూములు, ఒకే ఇంట్లో రెండు ఇంటి స్థలాలు కేటాయించిన సర్వే అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈవిషయాన్ని గ్రామస్తులు మంగళవారం ‘సాక్షి’కి తెలిపారు.

ఆట వస్తువులు విరాళం

సిరికొండ: సుంకిడి పాఠశాలలో చదవి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రాథోడ్ మాణిక్‌రావు ఆ పాఠశాలకు ఆట వస్తువులు విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ జాదవ్ అనితబాయి, కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్ పుట్టిన రోజు పురస్కరించుకుని రిమ్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మంగళవారం ప్రారంభించారు. కార్యకర్తలతో పాటు యువ నాయకుడు జోగు మహేందర్ పాల్గొని రక్తదానం చేశారు.